
అడల్ట్స్ ఓన్లీ కథ

# లయ విన్యాసం

చల్లటి పైరగాలికి తేలిపోయే తెల్లటి మేఘంలా తేలిపోతోంది నా మనసు. గుండెల నిండా గంధం వాసన, మల్లెల సువాసన పేరుకుంటున్నాయి. ఎదురుగా విరజాజులు, మల్లెదండలు వేలా డదీసిన మంచం. దానిమీద నిండా గులాబీ రేకులు పరచిన ఎత్తయిన మెత్తటి పరుపు. పక్కనే బల్లమీద రకరకాల పళ్లు, పాలు, సుడులు తిరిగే పొగలు చిమ్ముతున్న అగరువత్తులు.

గది ఎటువైపు చూసినా అందాలు చిమ్ముతోంది. బారుగా తెరిచివున్న కిటికీలోంచి కనిపిస్తోంది పచ్చటి



చంద్రబింబం. ఆ జాబిల్లి చుట్టూ తెల్లటి, పల్చటి గీత...

ఎన్నెన్నో చిలిపి కోరికలు చెలరేగుతున్నాయి నాలో. అద్దం ఎదురుగా నిలబడ్డాను. నాకు నేనే కొత్తగా హుందాగా కనిపించాను. ఉన్న చోట వుండలేక అటూ యిటూ తిరుగుతున్నాను. ఇంతలో గది గుమ్మం తెరుచుకుంది.

గలగలా నవ్వులు, చిన్నగా గుసగుసలూ వినిపించాయి. అటువేపు చూశాను. అందరి మధ్య సిగ్గుపడుతూ తలవంచుకు నుంచుంది లయ. తలమీది పాపిటపిందె తళుక్కుమంది. అందరిలోనూ ఒక అమ్మాయి లయ చెవిలో ఏదో చెపుతూ గడపదాటింది, లేడిలా బయటకు పరిగెత్తి, కిలకిలా నవ్వుతూ తలుపులు మూసేసింది. నవ్వులు వినిపించటం మానేశాయి.

ఎదురుగా లయ. ఇప్పటివరకూ ఎన్నెన్ని ఆశలు రేకెత్తించారో మరి.. తెల్లటి చెక్కిళ్లు ఎర్రగా కందిపోయి వున్నాయి. సన్నగా ఒణుకుతోంది.

శారదాప్రసాద్

చెవికున్న జుంకాలు అందుకు అనునయంగా చిన్నగా ఊగుతున్నాయి. నూతన వధువు. అన్ని అలంకారాలతో, రెప్పగొట్టే అందంతో, అంతకు మించిన అణుకువతో..నీ కోసమే నేనున్నట్టుగా, ఎదురుగా వచ్చి నిలుచుంది. చేయి ముందుకు చాపితే చాలు..అద్భుతమయిన అందాలు అందుతాయి. అంతులేని సుఖాలు చేతికి చిక్కుతాయి. ఇన్నాళ్లుగా కలలుకన్న, కవితల్లో రాసుకున్న తెల్లటి కళ్లు, నల్లటి కనుపాపలు, నున్నటి చెక్కిళ్లు, వెచ్చటి ఊపిరి, పల్చటి పెదాలు, పొంగిన తెల్లటి భుజాలు, పరువాల నున్నటి అంచులు, సన్నని నడుం, యవ్వనం రంగరించిపోసిన అందాలు నింపుకున్న ఎత్తు పల్లాలు- అన్నీ నా సొంతమయి పోతాయి.

అంటే..రెండడుగులు ముందుకు వేస్తే చాలు-స్వర్గం చేతి కందుతుంది.



మరి, ఆ'క్షణం' జీవితంలో మధురమయింది కాదూ?..మరచిపోలేనిది కాదూ?!

అడుగు ముందుకు వేశాను.

ఏం చెయ్యాలి?

రెండు చేతులతో పెనవేసి, గుండెకు హత్తుకోవాలా?

భుజాలమీద చేతులు వేసి, సుతారంగా దగ్గరకు తీసుకోవాలా?

ఏం చెయ్యాలి?

ఆ అందాన్నంతా నాలో కలుపుకోవాలని ఆశ. ఆరాటం, ఆత్రుత, ఎటూ తోచనివ్వని ఆనందం మనసు నిండా. చివరకు ఒక చెయ్యి ఆమె భుజాల మీద వేసి, మరో చేతి చూపుడు వేలుతో ఆమె ముఖాన్ని పైకెత్తాను. సిగ్గుతీరిన కనురెప్పల చాటు నుండి, కలవరపాటు తగ్గిన కనుపాపలు నవ్వాయి సన్నగా. కంటిలోని సన్నటి దారాల్లాంటి ఎర్రటి నరాలు మెరిసి మరింతగా కవ్వించాయి నన్ను. ఆ ఉద్రేకంలో నా కళ్లు ఏం మాట్లాడాయో కాని, ఆమె కనురెప్పలు తిరిగి వాలిపోయాయి బరువుగా. కనురెప్పలు మోయలేని సిగ్గు 'బరువు', ఆమె ముఖాన్ని కూడా పక్కకి వాల్చేసింది. నిండయిన బుగ్గల మీద వాలాయి నా చూపులు. ఎత్తయిన బుగ్గమీద మధ్యగా ఒక పుట్టుమచ్చ. చెక్కిలి వంతుకని దేవుడిచ్చిన అందంలో సగంపాలు తన లోనే నింపేసుకున్న గుండ్రటి పుట్టుమచ్చ.

ముద్దుపెట్టుకోబోయి ముందుకు వంగాను. ఒక జత కాటుక కళ్లు పటపటలాడాయి కిటికీ తలుపు సందులోంచి. మగాడినయినా, నేనే సిగ్గుపడి ఆగిపోవలసి వచ్చింది ఆ సమయంలో. కిటికీ తెర మూసేశాను. ఇటు తిరిగి చూశాను.

గులాబీలు, మల్లెపూవులు కలిపి కట్టిన లావుపాటి, బరువయిన పొడుగు జడ. ఆకాశంలోని పాలపుంత గుర్తొచ్చింది నాకు. ఆ జడలోని ఒక్కొక్క పూవు, ఒక్కొక్క కథ చెప్పి కవ్విస్తున్నాయి నన్ను. జాకెట్టు దాచేస్తున్న తెల్లటి వీపు, జాకెట్టు, చీర కలిసి కూడా దాచలేకపోతున్న సన్నటి, తెల్లటి నడుము. అంత సన్నటి నడుమునూ రెండుగా చీల్చేస్తున్నట్టుగా మధ్యలో పొడవుపాటి నొక్కు-కొంచెం కిందికి జారింది నా చూపు. ఎర్రగా మెరిసే పారాణిని గీతలా పూసిన తెల్లటి మెత్తటి కాలిమడమలు- అన్నీ అందాలూ నా సొంతమే అనిపించినా, ఆ చీరమాత్రం విలన్‌లా నన్నేడిపిస్తోంది. పాలరాతి ఒంటినంతటినీ తనే ఒత్తుగా చుట్టేసుకుపోయి, వేడి వయసు చిందించే ఆవిరినంతా తానే పీల్చేస్తూ, గుండెల్లోని గుసగుసలు ఎవరి చెవిని పడతాయోనన్న భయంతో ఒక్కసారిగా పైకెగిరి, గుండెల్ని చుట్టేసి, భుజం మీదుగా కిందికి జారిన నీలంపువ్వుల తెల్లచీర... అదే నా విలన్! చీరమీది పువ్వులు నవ్వాయి సన్నగా. తాము దాచేస్తున్న అందాలకోసం నా కళ్లు వెతకటం చూసి.

ఆమెలోని ప్రతి అణువూ పలకరిస్తోంది నన్ను. ప్రతీ ఒక్క పలకరింపూ కవ్విస్తోంది.

''లయా'' పిలిచాను నెమ్మదిగా.

చిన్నగా కదిలిందామె ముందుకు. కాలికున్న మువ్వలపట్టీ మోగింది చిన్నగా. ఆ సవ్వడి మోసుకొచ్చిన గాలి తరంగం పులకరించి, నన్ను పలకరించిపోయింది. ఈ అద్భుత రస తరంగిణి నీదేనని చెప్పి మాయమైపోయింది. ఇద్దరినీ కలుపుతున్నట్టుగా సిగ్గుపడుతున్న ఆమె పైటను ఎగరేసి నాకందించింది చిరుగాలి. రెండడుగులు ముందుకేసి పైటనందుకున్నాను. పైట చాటున బిగుస్తున్న అందాలు ఆమెను ఏమని అర్థించాయో, ఆదేశించాయో కానీ, భుజం మీదనే పైటను నొక్కిపట్టిందామె.

''ఇంకా ఎందుకీ దాగుడుమూతలు?'' ఆ లేత చేయి మీద చేయి వేసి దగ్గరగా జరుగుతూ అడిగాను.

ఎర్రబడుతున్న చెక్కిలి చూద్దామని ఆమె భుజం మీదుగా ముందుకు వంగాను. కళ్ల కాటుకలోని కర్పూరం వాసన హాయిగా తోచింది నాకు. ''లయా'' ఈమారయినా పెదవి కలిపి మాట్లా

## రాగాల కోయిల

**ఐశ్వర్యారాయ్ ఇప్పుడు గానకోకిలలా మారిపోయింది. చిన్ననాటినుంచి తనకి పాడడం ఎంతో ఇష్టమని చెప్పే ఐశ్వర్యారాయ్ కూనిరాగాలు తీస్తూ కన్పిస్తోంది. మల్కిత్ సింగ్ తాజాగా విడుదలచేసిన ఆల్బమ్ చల్ హన్ కోసం ఈమె డ్యాన్స్ కూడా చేసిందట. యూనివర్సల్ మ్యూజిక్ వారు ఈ ఆల్బమ్‌ని రూపొందించారు. ఇదిలా ఉంటే ఐశ్వర్యారాయ్ మాత్రం 'గురిందర్ నాకు బెస్ట్ ఫ్రెండ్. నేను పాడే పాటల్ని ఆయన బాగా వింటాడు. ఆయన సూచనలు నాకెంతగానో ఉపయోగపడుతుంటాయి' అని చెబుతోంది. నటన పరంగా మంచి మార్కులు పొందుతున్న ఐస్ భవిష్యత్తులో మంచి గాయనిగా మారుతుందేమో చూడాలి.**

దు[illegible]ందని పిలిచాను. అవి కదలకుండా కిందిపె[illegible] చివరను రెండు పళ్ల వరుసల మధ్యన నొక్కిపెట్టింది. కానీ కనుకొలనులోని చేపపిల్లల్లాంటి కనుపాపలు మాత్రం యిటుచివరి వరకూ వచ్చి, నా వేపు చూశాయి. ''ప్చ్..కళ్లతో ఎంతసేపని మాట్లాడను, ఏం మాట్లాడను?'' అంటూ రెండో భుజం మీద చేయివేసి నావేపు తిప్పుకున్నాను.

రెండు క్షణాలపాటు చూస్తూ వుండిపోయానామె అద్భుత సౌందర్యాన్ని.... 'అందం' యింత అందంగా వుంటుందా అనిపించింది. ఆమె ఒంటిని అంగుళాలు, అణువుల లెక్కల్లో కొలుస్తున్నాయి నా కళ్లు. ప్రతి అడుగులో వున్న తట్టుకోలేని అందాన్ని అనుభూతులుగా మార్చి అరల్లో దాచుకుంటోంది నా మనసు. లయ భుజాల మెత్తదనాన్ని స్పర్శించిన నా చేతులు వూరుకోలేదు. ఆమె భుజాల చుట్టూ ఒకటి, నడుం చుట్టూ మరొకటి బిగుసుకున్నాయి. బెట్టు చేస్తూనే దగ్గరగా జరిగింది లయ.

వెచ్చటి కన్నెపిల్ల కౌగిలిలో వుంది. వెచ్చదనం - నిలువెల్లా వెచ్చదనం. ఒంటిని కాల్చేస్తున్న వేడి వూపిరిలోంచి బయటకు ఉరుకుతోంది. వేడెక్కిన నరాలు వయసుల్ని పొంగించాయి. ఆమెలోని సిగ్గుదొంతరలన్నీ కరిగి ఆవిరైపోయాయి ఆ వేడికి. నాలోని ఓర్పంతా యిగిరి ఆవిరైపోయింది. ఇక యిద్దరిలో మిలిగి వున్నది-చిలిపితనం, గడుసుదనం.

ఆమె పెదాలు రెండూ భుజాలకు తగిలాయి. మెత్తగా..వెచ్చగా..

''వూహూ..ముద్దు అక్కడ కాదు..యిక్కడ'' అంటూ ఆమె ముఖాన్ని పైకెత్తి మొదటి....

రెండు పెదాలూ అందినట్టే అంది జారిపోయాయి. చిక్కని చెక్కిలి దొరికింది క్షణం పాటు.

''నీ పెదాల మీద తేనెలెలా వూరాయి? నీకు తెలుసా?'' అడిగాను వాల్చిన ఆమె కనురెప్పలను చూస్తూ.

''వయసు పూవు విరబూసి, అక్కడ తేనెలు చిందాయి'' మళ్లీ నేనే అన్నాను.

''చెక్కిలిలో తీయదనం ఎలా వచ్చిందీ? తెలుసా''

చిన్నగా తలూపింది తెలియదని.

''పాల బుగ్గలు వయసు వేడికి మరిగిపోయి, తీయటి మీగడ తరకలు కట్టినట్టున్నాయి. ఔనా?'' సన్నగా సాగుతున్న ఆమె పెదవులను సిగ్గుదొంతరలు నొక్కిపట్టాయి.

ఆమెను పట్టుకున్న నా చేతుల్ని తోసేసి, నవ్వుతూ దూరంగా జరిగి అటు తిరిగి నుంచుంది, మంచానికి వేలాడుతున్న మల్లె పూలదండను చేతివేళ్లకు చుట్టుకుంటూ. దోర వయసులో వున్న ఆడపిల్లలో వుండే మత్తు అప్పుడప్పుడే తెలుస్తున్నకొద్దీ, ఆమెలోని బ్యూటీ స్పాట్స్‌ని వెతకటం మొదలుపెట్టాయి నా కళ్లు. పల్చటి నడుం అంచుమీద పడింది నా చూపు. దగ్గరగా జరిగి, రెండు అరచేతులూ ఆన్చి, చేతి కందినంత నడుమును సుతారంగా పిండి మెలితిప్పాను, రెండు వేపులా. నేను అనుకోని విధంగా లయ 'ఆహ్' అంటూ మత్తుగా మూలుగుతూ కాలి వేళ్లమీద లేచి తలపక్కకి వాల్చేస్తూ నా గుండెల మీద వాలిపోయింది. చల్లటి, మెత్తటి మేఘాల దొంతరలమధ్య పడుకుని తేలి వెళ్లిపోతున్నట్టుగా వుంది నాకు. ఎన్ని నిమిషాలు అలా గడిచాయో తెలీదు. అయినా ఈరోజు అన్ని నిమిషాలు, గంటలూ మావేననిపించింది.

''ఈ తియ్యదనం జీవితాంతం మన స్వంతమేనా?'' లయని ఆశగా చూస్తూ అడిగాను.

''నీలో అందాలే కాదు, నువ్ చేసే కాఫీ కూడా అద్భుతంగా వుంటుంది''

నవ్వింది లయ.

''యిప్పుడు కాఫీ ఎందుకు గుర్తొచ్చింది?''

''పెళ్లి చూపులరోజు తాగిన కాఫీ నువ్వే చేశావటగా. మీ వాళ్లు చెప్పారు''

''మా అమ్మ నేర్పింది''

''నేనూ వెజ్ బిర్యానీ బ్రహ్మాండంగా చేయగలను'' కళ్లెగరేశాను.

''ఎక్కడ నేర్చుకున్నారు?''

''మా అత్తకూతురు శ్రీప్రియ నేర్పింది. మన పెళ్లిలో చూసే వుంటావు. పెళ్లి మండపంలో చాలాసేపు కూర్చుంది నీ పక్కన. నీతో మాట్లాడింది. ఎంబీఏ చేస్తున్నానని చెప్పింది నీతో.''

ఆలోచించింది లయ గుర్తు తెచ్చుకునేందుకు.

''తెల్లగా బొద్దుగా..దగ్గర దగ్గర గజాలా పోలికలుంటాయి. స్టైల్‌గా వుంటుంది. గుర్తుకు రాలేదూ?''

''లేదు''

''అరె... మా శ్రీని ఒక్కసారి చూస్తే ఎవ్వరూ అంత తేలిగ్గా మర్చిపోలేరు''కనురెప్పలు వాల్చకుండా నావేపు చూసింది లయ.

## అమ్మే ప్రాణం

అమ్మ ఎవరికైనా ప్రాణమే అంటున్నారా? అనండి. ఈషా డియోల్‌కి తన తల్లి హేమమాలినీ అంటే ఎంతో ఇష్టంట. 'నా కెరీర్‌లో నా తల్లి పాత్ర చాలా ఉంది. ఆమె ఎప్పుడు ఎంత బిజీగా ఉన్నా నాకు అమ్మే కదా. నా కెరీర్‌కి సంబంధించిన అన్ని విషయాల్లో ఆమె ప్రమేయం కన్పిస్తుంది. సినిమా స్క్రిప్టుల దగ్గరనుంచి డైలాగ్స్, లొకేషన్స్, కాల్షీట్ల వరకూ అన్ని విషయాల్లో ఆమె ఎంతో శ్రద్ధ చూపిస్తుంది. గైడెన్స్ ఇస్తుంది. తల్లి పాత్రని ఎవరూ విమర్శించలేరు. నా నటనలో ఇప్పుడు కొత్తదనం కన్పిస్తుంది. నాకు మా అమ్మే సెక్రటరీ అన్నీను..' అంటూ ఎంతో ఉద్వేగంగా చెప్పుకుపోతోంది ఈషా.



''తనకూ మీరంటే యిష్టమేనా?''

''యిష్టం అంటే..యిద్దరం బాగా క్లోజ్‌గా వుంటాం''

''మీ యిద్దరి మధ్యకూ నేను రాలేదు కదా!'' మామూలుగా అడిగింది లయ.

నాకు ఏం చెప్పాలో తోచలేదు. ''సారీ..తప్పుగా మాట్లాడానా?'' ఆమె భుజాలు నిమురుతూ అడిగాను.

''ఛ.ఛ... నాకు సారీలు ఎప్పుడూ చెప్పకండి. మనిద్దరి మధ్య పిల్లలకంటే ముందు పుట్టవలసింది నమ్మకం''

లయ చెప్పిన తీరు నాకు నచ్చింది. తన తియ్యటి అందాలతోబాటు, తెలివయిన ఆలోచనలూ.. అన్నీ యిక నావేనని, నా కోసమేనని అనిపించి హాయిగా తోచింది నాకు.

''చిన్నప్పటి నుంచి కలిసి ఆడుకున్నాం. అందుకే శ్రీ గురించి అనుకోకుండా అంత ఎక్కువ మాట్లాడాను'' అన్నాను. నిశ్శబ్దంగా నవ్వి వూరుకుంది లయ. నవ్వినప్పుడు లయ పెదాల కొక అద్భుత సౌందర్యం. నవ్వుతూ పెదిమలు సాగే కొద్దీ పై పెదవి చివరలు ఒంపుగా లేస్తాయి. చూడ ముచ్చటగా వుంది ఆ అందం.

పువ్వులు వాడిపోతాయి. పారాణి కరిగి చెరిగిపోతుంది. కానీ కలకాలం నా కళ్ల ముందు కనిపించే అందాలివే. అందుకే యివే నాకు శాశ్వతమయిన నజరానాలని అనిపించింది.

★ ★ ★

రాత్రి గడుస్తోంది.


చుట్టూ నిశ్శబ్దం. అప్పుడప్పుడూ చల్లటి పిల్ల తెమ్మెర. గాలి వీచినపుడు లయ జడలోని పూల పరిమళం గుండెల నిండా నిండుతోంది. మధ్య మధ్యలో కమ్మటి గొంతుతో లయ కబుర్లు. ఎంత సేపు చూసినా తనివి తీరక, మరో కొత్త అందం కన పడుతున్న లయ అందాలు..

ఒక్క రాత్రిలో జీవితం ఎంత మధురంగా మారిపోయిందీ!! ''మీ కథ 'రేసుగుర్రం' చదివాను క్రితంవారం''

''నీకెవరు చెప్పారు నా కథ పడిందని?''

''అత్తమ్మగారు. ఆరోజు ఫోనులో మాట్లాడినపుడు చెప్పారు. బాగా రాశారు.''

''థాంక్స్''



''మీకు ఊహలెక్కువే. రేసుల్లో లక్షలు సంపాయించే డ్రామనేనా అంత నమ్మకంగా రాశారు ఆ కథలో?'' ''లక్కు కలిసి రావాలేగానీ లక్షలు కాదు... కోట్లు సంపాదించొచ్చు గాంబ్లింగ్‌లో'' విని వూరుకోలేదు లయ. ''లక్కుకీ లక్షలకీ మధ్య మన ప్రయత్నం అన్నది కూడా వుండాలేమో?... అక్కర్లేదంటారా?'' నవ్వుతూ చూసింది నా వంక.

''కథలంటే అలానే వుంటాయి మరి''

''జీవితాన్నే కథలుగా రాస్తే ఎన్నో సమస్యలకి పరిష్కారాలు దొరుకుతాయి కదూ!'' మళ్లీ నవ్వింది. ఆమె పెదాల వంక చూస్తుంటే ఆ మాటలు వినిపించటం లేదు నాకు. ముఖానికి దగ్గరగా వంగి కుడి చేయి చూపుడు వేలుతో ఆమె పెదాల మీద రాశాను. అభ్యంతరపెట్టలేదు లయ. తన్మయత్వంగా కళ్లు మూసుకుంది. మరింత దగ్గరకు జరిగింది లయ. చీర కుచ్చిళ్లమీదకు వెళ్లింది నా చేయి. తుళ్లిపడి వెనక్కి జరిగింది లయ. ''అబ్బో..చీరకు ఎన్ని కుచ్చిళ్లు పోసి కట్టుకుంటారో లెక్కపెడుతున్నాను'' అన్నాను గొణుక్కున్నట్టుగా.

చిలిపితనం అర్థం అయిందన్నట్టుగా నవ్వేసింది లయ. ''లెక్క తెలిసిందా?...లెక్కపెడతారా?'' పెదాలు కొంటెగా విరుస్తూ దగ్గరకొచ్చింది లయ. అంతేకాదు రెండు చేతులూ నా భుజాలమీద వేసింది, తల విలాసంగా పక్కకు వాల్చి నన్ను చూస్తూ. జివ్వున గుండెలకు ఎగదన్నింది ఒంట్లోని రక్తం అంతా. ఒళ్లంతా వెచ్చటి ఆవిర్లు పొంగుకొచ్చాయి. కదలనీయ లేదిక లయని. నడుం చుట్టూ చేతులు వేసి మీదకు లాక్కున్నాను.

వదిలితే ఒక్క క్షణం వృధా అవుతుందని అలానే లయను రెండడుగులు వెనక్కి స్విచ్ బోర్డు వరకూ తోసుకెళ్లి ఒక చేత్తో బెడ్‌లైట్ వేసి, అలాగే ట్యూబ్ లైట్ ఆర్పేశాను. మా యిద్దరి వూపిరి శబ్దాలతో గది నిండిపోయింది.

మత్తులోనే గమ్మత్తయిన మెలకువ. నా పక్కలో, నన్ను హత్తుకుని ఒదిగిపోయిన లయ. పైనించి కిందికి చూశానా నిద్రపోతున్న అందాల గాజుబొమ్మను. ఊహల్లో తేలిపోయే మనసు నాది. వాస్తవాల్లో నడిచే మనసు లయది. ఇద్దరికీ చక్కని జోడీ. అతి చక్కని లయ 'కుదిరిన', లయ 'తప్పని' సంసారం మాది అంటూ అంత మత్తులోనూ మెత్తగా మూలిగింది నా మనసు. ☆

## తపన

**ఇప్పటికే సినీరంగంలో వేళ్లూనుకుపోయిన సీనియర్స్ ఒదిగి ఉంటుంటే మరికొందరు తలబిరుసుతో ముందుకి వెళుతుంటారు. అమితాబ్ తనయుడు అభిషేక్ దీనికి మినహాయింపే అనుకోవాలేమో. ఇండస్ట్రీలో ఇప్పుడాయన ప్రాధాన్యత తగ్గిపోయిందని అంతా భావిస్తున్న తరుణంలో ఈ సంగతే ఆయన్ని కదిపితే 'నాకొచ్చిన సమస్య ఏమీ లేదు. నేనేమీ ఇబ్బందిగా ఫీలవ్వడంలేదు. నా ఆఫర్స్ నాకున్నాయి. నటీనటులందరితో నాకు సత్సంబంధాలున్నాయి. నాకంతా ఫ్రెండ్సే. విజయం కోసం నేను తపిస్తున్నాను' అంటున్నాడు.**